


## సిపిఐ నేతల పైసల వసూల్..!

- బాధితుల ఆవేదన..! - 300 మంది వద్ద డబ్బులు వసూలు చేశారని ఆరోపణ
- చర్యలు చేపట్టాలని బాధితుల డిమాండ్..!
- కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తుంది: సిపిఐ నేత ఓదెలు
- డబ్బుల వసూల్ పట్టి బూటకము..!



ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 25-06-2025
పేజీలు : 9




పెద్దపల్లి : యేటా రైతులకు ఇచ్చే పంట రుణాలపై భారీగా ప్రణాళికలు ఖరారు చేస్తున్నా బ్యాంకు అధికారులు లక్ష్యాలకు అనుగుణంగా రైతులకు పంట రుణాలు ఇవ్వడం లేదు. ప్రతీ సీజన్‌లో పంట రుణాలు ఇచ్చే విషయమై బ్యాంకు అధికారులు కొర్రీలు విధిస్తుండడంతో విధి లేక రైతులు పంట పెట్టుబడుల కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంటోంది. ఐదేళ్లలో ఇచ్చిన రుణాలు పరిశీలిస్తే 70 శాతానికి మించలేదు. అంటే 30 శాతం మంది రైతులకు పంట రుణాలు అం దడం లేదు. జిల్లాలో సుమారు 2 లక్షల 80 వేల ఎకరాల సాగు భూమి ఉంది. లక్షా 70 వేల మందికి పైగా రైతులు ఉన్నారు. పట్టా భూములు కలిగిన రైతు లకే వాళ్లు వేసే పంటల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను బట్టి పంట రుణా లను అందజేశారు. యేటా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆయా బ్యాంకుల ఉన్నతాధికారులతో కలిసి రుణ ప్రణాళికలను రూపొందిస్తారు. అందులో భాగంగా వ్యవసాయ పరం గా దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలు ఉంటాయి. పంట రుణాలు స్వల్ప కాలిక రుణాల కింద ఇస్తారు. ఎకరానికి 20 వేల వరకు పంట రుణాన్ని అందజేస్తారు పంట రుణాల కింద రైతుల నుంచి 7 శాతం మాత్రమే వడ్డీ వసూలు చేస్తారు. అయితే రాష్ట్రంలో ఈ పంట రుణాలను జీరో వడ్డీకే ఇస్తున్నామని ఆయా ప్రభుత్వాలు ప్రకటిస్తున్నప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. రైతులు మాత్రం బ్యాం కు నిబంధనల ప్రకారం పంట రుణాలను చెల్లిస్తున్నారు.

**పంట రుణాలు అరకొరే**

బ్యాంకు నిబంధనల ప్రకారం వానాకాలం, యాసంగి సీజన్ల వారీగా పంట రుణాలు ఇస్తారు. కానీ జిల్లాలో యేటా వానాకాలం సాగుకు ముందు జూన్, జూలై మాసాల్లోనే పంట రుణాలను తీసుకుంటున్నారు. యాసంగిలో పంట చేతికి వచ్చిన తర్వాత ఏప్రిల్, మే నెలలో రుణాలు చెల్లించి మళ్లీ కొత్తగా రుణాలు తీసుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఐదేళ్లుగా పంట రుణాల లక్ష్యం నెరవేరడం లేదు.

**రుణ మాఫీ కారణంగానే**

ఆయా ప్రభుత్వాలు పంట రుణాలను ప్రకటించడం వల్లనే లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకు అధికారులు పంట రుణాలు ఇస్తున్నట్లు కనబడడం లేదు. గత ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల వరకు పంట రుణ మాఫీ చేస్తామని, నాలుగేళ్లలో నాలుగు విడతలో రుణ మాఫీ సొమ్మును చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో చాలా మంది రైతులు ముందుగా పంట రుణాలను చెల్లించారు.

మిగతా 9లో...

## కాంగ్రెస్తోనే రైతుకు ‘భరోసా’

- సకాలంలో రైతులకు చేయూత
- ప్రజాహిత సంక్షేమాలతో ప్రజలు ఖుష్
- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాతోతు రామచంద్ర నాయక్
- మరిపెడ పట్టణ కేంద్రంలో సీఎం, డిప్యూటీ సీఎం, వ్యవసాయ మంత్రి, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



**మరిపెడ,జూన్24(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని,నాడు నేడు ఎప్పటికీ కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని రైతు హితం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కృషి చేస్తుందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు.

మిగతా 5లో...

## వంగర పీవీ స్మృతి వనాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**భీమదేవరపల్లి జూన్ 24 ప్రజా జ్యోతి....**

వంగర పీవీ స్మృతి వనాన్ని సందర్శించి మొక్క నాటిన హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. మంగళవారం మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదాం ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు.

మిగతా 8లో...



## ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన సదస్సు

**చెన్నారావుపేట జూన్24( ప్రజా జ్యోతి):**చెన్నరావుపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ ఆవరణలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని 400 -600 చదరపు



అడుగులు మాత్రమే కట్టాలని ప్రభుత్వ నిబంధనలను పాటించాలని హౌసింగ్ ఏఈ అన్నారు..లబ్ధిదారులు బెడ్ లెవెల్ త్వరగా పూర్తి చేస్తే వారి ఖాతాలో ఒక లక్ష రూపాయలు జమ అవుతాయని ఆమె అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ మార్కెట్ డైరెక్టర్ కోరే కుమారస్వామి మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ మెంతుల రమేష్ కొల విజయ్ కందిక సునీల్ పంచాయతీ సెక్రెటరీ సురేష్ ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా తాజా మాజీ సర్పంచ్ గాదె రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రాయపర్తి ,జూన్ 24 ,ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ప్రియా శిష్యుడు, మహబూబ్ నగర్ తాజా మాజీ సర్పంచ్ గాదె రవీందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా, కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు



తెలిపినరాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి మండల పార్టీ నాయకులు ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్ స్థానిక నాయకులు అయిన ముక్కల కర్ణాకర్, దాసరి శ్రీనివాస్, చిర్ర యక సాయిలు, చిన్నల ప్రవీణ్, చెన్నబోయిన శ్రీను, పనికర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్నం భోజనం పెట్టాలి

**-ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు**

**పొదల లవ కుమార్**

**రఘునాథపల్లి, జూన్ 24( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలంలో వెల్ది గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్లో ఎస్ఎఫ్ఐ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించిన నాయకులు అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం




అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పెండింగ్ లో ఉన్నటువంటి మిస్ బిల్లులు తక్షణమే చెల్లించాలని అన్నారు అదేవిధంగా పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి అని అన్నారు రాబోయేది వర్ష కాలం కాబట్టి పాఠశాల ఆవరణలో ఆట మైదానంలో ఉన్న పిచ్చి మొక్కలకు గడ్డి మందు పిచికారి చేయాలి అన్నారు అదేవిధంగా వాటర్ ప్యూరిఫైయర్ తక్షణమే రిపేరు చేపించాలన్నారు పాఠశాలలో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు లేనియెడలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షుడు ఉదయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్య, మండల నాయకులు శివకృష్ణ, అరుణ్, సామరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం

**గణపురం రైతు వేదిక నుండి పాల్గొన్న ఎమ్మెల్యే,కలెక్టర్ అధికారులు, రైతులు**





**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 24:** రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం పంట సాగుకు ప్రవేశ పెట్టిన “రైతు భరోసా” పథకం కింద కేవలం 9 రోజుల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం ఆవరణల నుండి నిర్వహించిన “రైతు భరోసా సంబరాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రైతులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి గణపురం మండల కేంద్రంలోని రైతు వేదిక నుండి పాల్గొన్న భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, ఉద్యానవన శాకాధికారి సునీల్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తల పని చేయాలి

**రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్**



**రాయపర్తి, జూన్ 24, ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం గట్టికల్, మహబూబ్నగర్ గ్రామలలోరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు.ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నల శ్రీనివాస్ తాజా మాజీ సర్పంచ్ చిన్నల లక్ష్మి నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేయగాఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్ స్థానిక నాయకులు అయిన ముక్కల కర్ణాకర్, దాసరి శ్రీనివాస్, చిర్ర యక సాయిలు, చిన్నల ప్రవీణ్, చెన్నబోయిన శ్రీను, పనికర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయాలనునివారించడానికి ఇంటర్ లింకింగ్ లైన్ ఏర్పాటు



**రాయపర్తి జూన్ 24 ప్రజా జ్యోతి:** విద్యుత్ సరఫరా లో అంతరాయాలను నివారించడానికి ఇంటర్ లింకింగ్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని చీఫ్ ఇంజనీర్ రాజ్ చౌహన్ తెలిపారు. మంగళవారం సన్నూరు సబ్ స్టేషన్ నుండి ఊకళ్ళు సబ్టేషన్ వరకు కొత్తగా నిర్మించిన 33 కెవి లైన్ ప్రారంభించడం జరిగింది.విద్యుత్ సరఫరా లో అంతరాయాలను నివారించడానికి కొత్తగా 33 కెవి ఇంటర్ లింకింగ్ లైను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ లైను ఏర్పాటు చేయడం ద్వారా సన్నూరు మరియు ఊకల సబ్ స్టేషన్ లో అంతరాయాలను గణనీయంగా తగ్గించవచ్చు అనిముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ ఇంజనీర్ రాజ్ చౌహన్ తెలిపారు . అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా కొరకు సబ్ స్టేషన్ గాని కొత్త లైన్లను గాని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.మరియు అదేవిధంగా రాయపర్తి సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్ఫార్మర్ను 5 ఏం.వి ఏ సంపూర్ణ మరమ్మత్తులు పూర్తి చేశారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలోగా చీఫ్ ఇంజనీర్ రాజ్ చౌహన్ మరియు సూపర్డెంట్ ఇంజనీర గౌతమ్ రెడ్డి ఆపరేషన్ డిఇ బిక్షపతి మరియు కన్స్ట్రక్షన్ డిఇ హరి జి నాయక్ , ఏడీ ఈ కన్స్ట్రక్షన్ ఏఈ కన్స్ట్రక్షన్ ఏడిఈ క్వాలిటీ కంట్రోల్ ఏడిఈ ఆపరేషన్ వర్ధన్నపేట మరి ఏఈ ఆపరేషన్ మైలారం మరియు ఏఈ ఆపరేషన్ రాయపర్తి మరియు లైన్స్పెక్టర్లు లైన్మెన్లు అసిస్టెంట్ లైన్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రైతు భరోసా సంబరాలు

- రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు
- రైతన్నను రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





**వెంకటాపురం,జూన్ 24 (ప్రజాజ్యోతి) :** ఆకలి తీర్చే అన్నదాతకు ఆర్థిక ధైర్యం ఇచ్చే విధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు.మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జల్లిగంపల కళాధరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం అంబేద్కర్ కూడలిలోని ప్రధాన మార్గంపై బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర రైతంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సహసర మంత్రులు మాట ఇచ్చిన ప్రకారం సకాలంలో భరోసా నిధులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమచేసి మాట నిలబెట్టుకున్నారని తెలిపారు.రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైందని అన్నారు.రైతులకు పంటల సాగులో జాప్యం జరగకుండా ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే పెట్టుబడి సాయంఅందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో రైతన్నను రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేసిందని అన్నారు.మండలంలో ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే,మంత్రి సూచించిన కాంగ్రెస్ కార్యకర్తలకే ఇస్తున్నారనడం అవాస్తవమని,మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించి అర్హులైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.వచ్చే మూడేళ్ల కాలంలో దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,కాంగ్రెస్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,బాలసాని వేణు,జిల్లా కిసాన్ సెల్ సభ్యులు పల్నాటి ప్రకాశరావు,మండల పార్టీ అధికార ప్రతినిధి శ్రీరాముల రమేష్,మాజీ ఎంపిటిసిలు గార్లపాటి రవి,కొండపర్తి సీతాదేవి పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంకులో సిబ్బంది కొరతతో బ్యాంక్ అధికారుల అవస్థలు

**-రైతు భరోసా డబ్బుల కోసం బ్యాంకులో కిక్కిరిసిన జనం**




**బయ్యారం, జూన్ 24. ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో ప్రభుత్వం జమ చేసింది. దీనితో మండలంలో రైతులు బ్యాంకుల వద్ద వారి ఖాతాలోని డబ్బులు తీసుకునేందుకు రైతులు బ్యాంకుల వద్ద క్యూ కట్టారు.మండలంలో 29 జీపీలు 17 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.రైతు కుటుంబాలకు సుమారుగా 22 కోట్ల రూపాయలను రైతు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం మంజూరు చేసింది.ఇంత వరకు బాగానే ఉన్నా మండల కేంద్రములోని ఎస్బిఐ బ్యాంకు వద్ద డబ్బుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వినియోగదారులు తెలిపారు. బ్యాంకులో సరిపడా సిబ్బంది లేక రైతుల ఖాతాలో డబ్బుల తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నట్లు వారు తెలిపారు.బ్యాంకులో పర్మినెంట్ సిబ్బంది నలుగురు ఉండవలసి ఉండగా బ్రాంచ్ మేనేజర్,క్యాష్ ఇంచార్జి ఇద్దరు మాత్రమే విధులు నిర్వహించడం,క్లార్క్,ఫీల్డ్ ఆఫీసర్,పోస్టులు ఖాళీగా ఉండడంతో బ్యాంకులో సిబ్బంది కొరతతో బ్యాంకు అధికారులు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.బ్యాంకుకు వచ్చిన ఖాతాదరులకు సేవలు అందించడంలో, రైతులకు డబ్బులు చెల్లించడంలో ఇబ్బందులు లేకుండా ఉండాలంటే బ్యాంకులో తగిన సిబ్బందిని నియమించి ఖాతాదరులకు అసౌకర్యం లేకుండా చూడాలని ప్రజలు బ్యాంకు ఉన్నత అధికారులను వేడుకున్నారు.

# మండలంలో రైతు భరోసా సంబరాలు



**మహాముత్తారం,జూన్ 24. ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో మంగళవారం బోర్లగుడెంలో రైతు భరోసా సంబరాలు స్వీట్లు పంచుతూ ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా పక్కల సడవలి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని,నాడు నేడు ఎప్పటికీ కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని రైతు హితం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కృషి చేస్తుందని తెలిపారు. సాగుకు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోస సకాలంలో వేసిన సందర్భంగా కృతజ్ఞతగా రైతు భరోసా సంబరాలు జరుపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మండల, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్, వెన్నవ్ర రెడ్డి సాంబశివా రెడ్డి మాజీ ఎంపీటీసీ వావిల్లా పాపయ్య,, సీనియర్ నాయకులు సుధాటి సుగుణాకర్ రావు, ఠాకూర్ నాయక్,సకినాల రవి, పర్ణ వేణి, సమ్మయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మారపాక రాజేంద్రప్రసాద్, జాటోత్ పవన్ కళ్యాణ్, సంపత్, గుండాల మహేందర్, పులియాల సంపత్, మరియు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు వేదికలలో రైతు భరోసా సంబరాలు

**-రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖాముఖీ.**



**బయ్యారం, జూన్ 24. ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రమంతటా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతు వేదికలలోని రైతులతో రైతు భరోసా పథకంపై ముఖా-ముఖీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం,కొత్తపేట రైతు వేదికలలో ఘనంగా నిర్వహించారు.రైతు వేదికల్లో రైతులు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని పెద్దసంఖ్యలో రైతులు హాజరై ముఖ్య మంత్రి ప్రసంగాన్ని వీక్షించారు.బయ్యారం రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాంజీ,ఎమ్ పిడీఓ విజయలక్ష్మి,గంధంపల్లి కొత్తపేట రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో బయ్యారం మండల తహశీల్దార్ సిహెచ్.నాగరాజు,ఆర్ఐ సాయి సందీప్,ఏఈఓ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,సూరం సుధాకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ జూకంటి సీతారాం రెడ్డి,కారుబోతుల రామ్మూర్తి,గట్టు శ్రీనివాస్, బోడా సాయి క్రిష్ణ, సపవత్ రాందాస్,ఇస్మాయిల్,రైతులు కండేపూనేని సుధాకర్,చల్లా క్రిష్ణ,చాట్ల పాపారావు,బురా శంకర్,భూక్యా బాలకిషన్,బూర శ్రీను,పెన్గొండ పుల్లయ్య,పుల్లూరి బాలరాజు,ధారా రఘుపతి,గుర్రం అన్నపూర్ణ,భర్మవత్ పద్మ రైతాంగం పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి యువకుడు మృతి



**మహాముత్తారం,జూన్ 24.** ప్రజాజ్యోతి:గడ్డి మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ రాజయ్య తెలిపిన వివరాల ప్రకారయహా ముత్తారం గ్రామంలోని నేతగానిపల్లికి చెందిన మంతెన రంజిత్(15) ఈ సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకున్నాడు.డిఫెన్స్ లో పనిచేయడం చాలా ఇష్టంగా ఉండి దాని గురించి కరీంనగర్ లోని శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీ నందు అడ్మిట్ అయ్యాడు.అకాడమీ వారు నిర్వహించిన పరీక్షలో ఫెయిల్ అయ్యి ఇంటికి వచ్చి ఏమి చేయాలో అర్థం కాక సోమవారం ఇంట్లో ఉన్న గడ్డి మందు త్రాగగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భూపాల్ పల్లిలోని వంద పడకల హాస్పిటల్ లో చేర్పించారు.అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ హాస్పిటల్ లో చేర్పించారు.చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మరణించాడు. మృతుడి తండ్రి మంతెన రాజబాబు ఇచ్చిన పిటిషన్ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రాజయ్య తెలిపారు.

## పంట సీజన్ లో రైతులను ఆదుకున్న రేవంత్ రెడ్డి

**రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



**పాలకుర్తి జూన్ 24/ ప్రజా జ్యోతి /** రైతుల పంట సీజన్ లో తొమ్మిది రోజులలో 9వేల కోట్లకు పైగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా లో ఎమ్మెల్యే యషశ్విని రెడ్డి, రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కార్యదర్శి బైరు భార్గవ్, అడ్డూరి రవీందర్రావు, యాక సోమయ్య, కారు పోతుల శ్రీనివాస్,ఆది నారాయణ, మొలుగూరి యాకయ్య. బొమ్మగాని భాస్కర్, ఎడవెల్లి సోమ మల్లయ్య, డాక్టర్ జి వై సోమయ్య, గాదెపాక భాస్కర్., బీసు లలిత, బండిపెల్లి మనమ్మ, గోనె మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, కార్యదర్శి పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, కామారపు సునీల్, నారగోని ఎల్లయ్య, గాదపాక ఎల్లయ్య, పసులాది యాక స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్తోనే రైతులకు భరోసా'

## -మండల కేంద్రంలో అంబరాన్ని అంటిన రైతు భరోసా సంబరాలు

## -మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి కోటగిరి సతీష్ గౌడ్

**టేకుమట్ల జూన్ 24 ప్రజాజ్యోతి న్యూస్:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని,నాడు నేడు ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని రైతు హితం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. సాగుకు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా సకాలంలో వేసిన సందర్భంగా మండల కేంద్రంలో సీఎం,డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి,ఎమ్మెల్యే, చిత్రపటాలకు పాలాభిషేకం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా.ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి అజ్మీర్ జంపయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు ఆసరాగా నిలుస్తోందన్నారు.మండలంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రత్యక్షంగా ఉచిత కరెంటు,బస్సు, రూ.500 సిలిండర్, వసతిగృహాల్లు విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచి వారికి ఆపన్న హస్తం అందిస్తోందన్నారు. 21లక్షల మంది రైతుల రుణమాఫీ చేసింది, సన్నాలకు బోనస్,భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం,అర్హులైన రైతులకు ఎకరాకు



రూ.6వేల రైతుభరోసా ఇలా ప్రజలకు, నిజమైన లబ్ధిదారులకు అందించిందన్నారు. తాజాగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు మొదటి విడతగా 4000వేల మందికి ఇందిరమ్మ ఇళ్లు అందించి ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్ని విధాల బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా మండల యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం

## - మండలంలో 11357 మంది రైతులకు లబ్ధి

## -మండల వ్యవసాయ అధికారి గద్దం అనుష



**మహాముత్తారం,జూన్ 24. ప్రజాజ్యోతి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా ఈనెల 16 నుండి 24 తేదీ వరకు తొమ్మిది రోజుల లోపల 9,000 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేస్తానని చెప్పి మాట నిలబెట్టుకుని జమ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం రైతు వేదిక నందు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం మీద రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.మండలానికి రైతు భరోసా పథకం కింద 11357 మంది రైతులకు మొత్తం 17,04,90,267 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ కావటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గద్దం అనుష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శివకృష్ణ ప్రవళిక శశివర్ధన్ మరియు మండలానికి సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# గాజర్ల రవి కుటుంబాన్ని పరామర్శించిన దళిత నాయకులు

**టేకుమట్ల జూన్ 24 ప్రజాజ్యోతి న్యూస్:**
టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల రవి అలియాస్ (గణేష్,ఉదయ్)మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో మరణించగా మంగళవారం దళిత సంఘం నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి,చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సోదరులు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ను సంఘటన కు సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాతృ శ్రీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దొంతుల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్యమాదిగ, అంబేద్కర్ యువజనసంఘం మండల అధ్యక్షులు ఆరకొండ రాజయ్య,నాయకులు మాడుగుల



వీరయ్య,గద్దంతిరుమలేష్,పర్లపల్లిసాంబయ్య,పారనందిరాములు, శాస్త్రాల కిరణ్,అందె కుమార్,అంబాల రమేష్,చిట్యాల భద్రయ్య,మాడుగుల ప్రకాష్,పారనంది సదానందం,అరకొండ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి

## బిజెపి జిల్లా నాయకులు-దొంగల రాజేందర్.

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 24:**మంగళవారం రోజున



భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మొక్కల వంపిణీ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు బూర పద్మ ,కన్వీనర్ ఊరటి మునేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్,వేశాల సత్యవతి హాజరై ప్రజలందరికీ వంద మొక్కలు ఉచితంగా పంపిణీ చేసి, ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో మొక్కలు నాటాలని అన్నారు. నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల పరిపాలనలో భాగంగా దేశమంతా అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని భారతీయ జనతా పార్టీ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నది.అందులో భాగంగానే ఈరోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో మొక్కలు పంపిణీ చేసి నాటించడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో నాయకులుబూర రమేష్ హైమావతి శ్రీదేవి,దూలం మొండయ్య,సుమలత, శంకర్ ఆవుల సంతోష్,నాంపల్లి కుమార్,ప్రవీణ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి సహచరుల ఆపన్న హస్తం

## రూ 3.20 లక్షలు అందించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయులు



**తొర్రూరు, జూన్ 24 ( ప్రజా జ్యోతి ):**
రోడ్డు ప్రమాదంలో అకాలంగా మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆపన్న హస్తం అందించారు. తొర్రూరు వాసి, సి ఆర్ పి సర్వి రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా తీవ్ర దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి సాయం అందించాలని సంకల్పించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయులు తలో చేయి వేసి జమ చేశారు. జమ చేసిన రూ.3.20 లక్షలు మంగళవారం రమేష్ దశదినకర్మ సందర్భంగా ఆయన నివాసంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. డీఈఓ రవీందర్ రెడ్డి హాజరై ఉద్యోగులు సమకూర్చిన మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేసి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ సిఆర్పి రమేష్ మృతి విద్యారంగానికి తీరని లోటు అని, ఆయన అంకితభావంతో పనిచేసేవాడని గుర్తు చేశారు. విద్యార్థుల సంఖ్య పెంచడంలో, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఆయన తోడ్పాటు అందించాడని కొనియాడారు.వారి కుటుంబానికి ఉపాధ్యాయులు సమగ్ర శిక్ష, ఉద్యోగులు ఆర్థిక చేయూత అందించడం ఆహ్వానించదగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న,ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య,కాంగ్రెస్ నాయకులు చెవిటి సుధాకర్,సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెల్తూరి మల్లేశం, నాయకులు జానకి రామ్, ఉద్యోగులు,ఉపాధ్యాయులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం కార్యాలయంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఎరువులు

## - మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - సహకార సంఘం అధ్యక్షులు చిడెం మోహన్ రావు

**వెంకటాపురం,జూన్24 (ప్రజాజ్యోతి):** :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని సంఘ అధ్యక్షులు చిడెం మోహన్ రావు తెలిపారు.మండల రైతులకు అందుబాటులో డి.ఏ.పి,యూరియా ఎరువులు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని,మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పైన తెలిపిన ఎరువులు కావాల్సిన రైతులు సొసైటీ కార్యాలయం వద్ద సంప్రదించాలని,ధరలు డి.ఏ.పి 50కేజీల బస్తా ధర రూ.1350,యూరియా 45కేజీలు రూ.267 దీనిని మండలం లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# కన్నవారి కలలను సాకారం చేయాలే

**- వైద్యవృత్తిని సేవ దృక్పదంతో చూడాలి**

**- ఎంబీబీఎస్ విద్యార్థినిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మహాముత్తారం,జూన్ 24. ప్రజాజ్యోతి:**
పిల్లలను ఉన్నత స్థానంలో నిలిపేందుకు అనేక కష్టాలు ఎదుర్కొనే తల్లిదండ్రుల కలలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహాముత్తారం మండలం వజినేపల్లి గ్రామ మాజీ ఎంపీపీ మెంద వెంకటస్వామి కూతురు సౌమ్య ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కన్నవారి కష్టాలను గుర్తించాల్సిన బాధ్యత వారి పిల్లలపై ఉందన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని వైద్య వృత్తిలో అడుగుపెట్టే ప్రతి ఒక్కరు వైద్య వృత్తిని సేవా దృక్పతంతో చూడాలని, పేదవారికి సేవ చేయాలనే ఆలోచనతో అడుగు ముందుకు వేయాలని ఆయన సూచించారు. ఇటు కన్నవారి కలలతో పాటు పేదవారికి సేవ చేయడంలో ఆత్మసంతృప్తి ఉంటుందనే విషయాన్ని గ్రహించాలని ఆయన సూచించారు. మారుమూల ప్రాంతానికి చెందిన ఓ ఆడబిడ్డ



ఎంబీబీఎస్ పూర్తి చేసుకోవడం గర్వించదగిన విషయమని అన్నారు.ఆయన వెంట మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్తోనే రైతుకు 'భరోసా'

**- సకాలంలో రైతులకు చేయూత - ప్రజాహిత సంక్షేమాలతో ప్రజలు ఖుష్**

**- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాతోతు రామచంద్ర నాయక్**

**- మరిపెడ పట్టణ కేంద్రంలో సీఎం, డిప్యూటీ సీఎం, వ్యవసాయ మంత్రి, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు క్షీరాభిషేకం**

**మరిపెడ,జూన్24(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని,నాడు నేడు ఎప్పటికీ కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని రైతు హితం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కృషి చేస్తుందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు.సాగుకు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోస సకాలంలో వేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,విప్ రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు ఆసరాగా నిలుస్తోందన్నారు.మండలంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రత్యక్షంగా ఉచిత కరెంటు,ఉచిత బస్సు,రూ.500 సిలిండర్, వసతిగృహాల్లు విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు పెంచి వారికి ఆపన్న హస్తం అందిస్తోందన్నారు.21లక్షల మంది రైతుల రుణ మాఫీ చేసింది, సన్నాలకు బోనస్,భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం, అర్హులైన రైతులకు ఎకరాకు రూ.6వేల రైతు భరోసా ఇలా ప్రజలకు, నిజమైన లబ్ధిదారులకు అందించిందన్నారు. తాజాగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు



మొదటి విడతగా 4000వేల మందికి ఇందిరమ్మ ఇళ్లు అందించి ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్ని విధాల బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి నాయక్, నాయకులు బోర గంగయ్య, కొండం దశరథ, గుండగాని వెంకన్న,సురబోయినఉప్పలయ్య,కుడితి నరసింహారెడ్డి,కారంపుడి ఉపేందర్, రవికాంత్, దూగుంట్ల వెంకన్న,బోడ రమేష్,ఇస్లావత్ బాల,తొట్టిగౌతం, యాకుబ్ పాషా,బోడ రవి,వల్లేపు లింగయ్య,గంధసిరి సోమన్న,గౌస్, సోమ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 24:**
భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామ నివాసి ఒద్దుల రాంరెడ్డి ట్రాక్టర్ బోల్తా పడి మరణించిన కుటుంబాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గౌరవ శ్రీ గండ్ర సత్యనారాయణరావు గారు పరామార్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు వారి వెంట మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ మోలుగూరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళను దూషించిన వారిపై కేసు నమోదు

**మహాముత్తారం,జూన్ 24. ప్రజాజ్యోతి:**
రేగులగూడెం గ్రామానికి చెందిన ఆర్ల సుగుణ పైన అదే గ్రామానికి చెందిన రెడ్డి మౌనిక రెడ్డి సంపత్ మద్ద లక్ష్మి భూమి విషయంపై ఆర్ల సుగుణను గత బుధవారం ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టి చేతులతో కొట్టడం జరిగింది.మంగళవారం ఆర్ల సుగుణ ఇచ్చిన పిటిషన్ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పి మహేందర్ కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ లో చేరిన నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 24:**గణపురం మండల కేంద్రంలో ని



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని శివశంకర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిబిజి కే ఎస్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గణపురం మండల మాజీ అధ్యక్షుడు యూత్ నాయకులు జి .రామకృష్ణగౌడ్, ఆర్ శ్రీకాంత్, ఎం నిఖిల్, కే. వికాస్ గౌడ్, ఎన్. అరవింద్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు బంధు ఉత్సవాలు



**కొత్తగూడ జూన్ 24 ప్రజాజ్యోతి :**
16కోట్ల08లక్షలనిధులునేరుగా9299రైతులఅకౌంట్లోజమమహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క పిలుపులో భాగంగా కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో. రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించాం.ు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కోటి ముప్పై తొమ్మిది ఎకరాలకు సకాలంలో ప్రతి ఎకరాకు 6 వేల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారు ఇట్టి రైతు భరోసా నిధులు అందించినందుకు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ కమిటీ నాయకులు అన్ని గ్రామాల రైతులు స్వచ్ఛందంగా ఇ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం %ద% ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క .. పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ శాఖ %ద% గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ మంత్రులు అందరికి రైతుల పక్షాన మండల కమిటీ తరుపున రైతు భరోసా నిధులను విడుదల చేసినందుకు ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.కొత్తగూడ మండలం లో 16 కోట్ల 8 లక్షల రూపాయలు 9299 మంది రైతులకు నేరుగా అకౌంట్లోకి జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతులు. అనంతరం మండల నాయకులు బాణాసంచా కాల్చారు ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంకరబోయిన మొగలి యాదవ్, ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, ఉపేంద్ర చారి, మాజీ వైస్ ఎంపీపీ విజయ రూప్ సింగ్, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, ఇరుప రాజేశ్వర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు నోముల ప్రశాంత్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్, మండల యూత్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, గుంటుక శ్రీనివాస్ మండల ముఖ్య నాయకులు గ్రామపార్టీ అధ్యక్షులు కిసాన్ సెల్ విభాగం నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు పార్టీ శ్రేణులు అందరూ పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**



**బయ్యారం,జూన్ 24 ప్రజా జ్యోతి:** ఆపరేషన్ కగార్ పేరుతో మారణ హోమాన్ని అపాలని మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు ప్రారంభించాలని ఉత్తర భారతంలో ఏజెన్సీలో పోలీసు బలగాలను వెనక్కి రప్పించాలని ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల కనిజసంపదను కార్పొరేట్ సంస్థలకు బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పటం కోసమే ఆపరేషన్ కగార్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.జూన్ 25న వరంగల్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్వహించే రాష్ట్ర సదస్సుకు పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు 5 షెడ్యూల్ 6 షెడ్యూల్ లో ఉన్న భూభాగాలు అడవులపై ఆదివాసులకే హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చట్టాలు చెబుతున్నప్పటికీ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడతామని ప్రమాణం చేసిన మోడీ సర్కార్ వాటి అమలును తుంగలో తొక్కి దేశ సంపదను ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు తెగ నమ్మటానికి చట్ట సవరణలు చేస్తూ ఆదివాసీల హక్కులను హరించి వేస్తూన్నారన్నారు.కనీస పౌర ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తూ 2026 మార్చి చివరి నాటికి నక్సలైట్లను అంతమొందిస్తామని హెచ్చరికలు జారీ చేస్తూ ప్రకటనలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. నక్సలిజాన్ని అంతం చేయడం హిట్లర్ కే సాధ్యం కాలేదని గుర్తు చేసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోడీ సర్కార్ ఆపరేషన్ కగార్ వెంటనే నిలుపుదలచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసులపై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపు చేయాలని డిమాండ్ చేశారు.

# యూనియన్ బ్యాంక్ నిర్వహణ అస్తవ్యస్తం

**-ఖాతాదారులకు తప్పని తిప్పలు- ఆన్ లైన్ సేవలు లేవని మూడు గంటలకే మూసివేత**




**గణపురం ప్రజాజ్యోతి జూన్ 24:** గణపురం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. బ్యాంకు మేనేజర్ తో సహా సిబ్బంది బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తుండడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూనియన్ బ్యాంకు లో ఖాతా తీసుకున్న ఖాతాదారులకు నగదు జమ, నగదు బదిలీ, నగదును తీసుకునే క్రమంలో ఆన్ లైన్ పనిచేయడం లేదని, విద్యుత్ సరఫరా లేదని, సిగ్నల్ రావడం లేదని యూనియన్ బ్యాంక్ సిబ్బంది అలసత్వం వహిస్తూ ఖాతాదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బ్యాంకులో పనిచేస్తున్న సిబ్బందిని ఖాతా పుస్తకంలో ప్రింట్ అడిగితే ప్రింటర్ పనిచేయడం లేదని కొత్త ప్రింటర్ తీసుకొచ్చామని చెబుతూ కొత్త ప్రింటర్ తీసుకువచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు ప్రింటర్ వినియోగదారులకు,ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకురాకపోవడం ప్రింట్ కావాలని అడిగితే స్టేట్మెంట్ ఇస్తామని,స్టేట్మెంట్ కూడా రెండు మూడు నెలలకు సంబంధించిన సమాచారం మాత్రమే ఇస్తూ ఖాతాదారులను మహిళా సంఘాలను పట్టించుకోకుండా యూనియన్ బ్యాంక్ సిబ్బంది పని తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. యూనియన్ బ్యాంకు లో పనిచేసే సిబ్బంది ఖాతాదారుల విషయంలో అలసత్వం వహించకుండా ఉండాలని. నగదు జమ చేసే కౌంటర్, నగదు విత్ డ్రా లు చేసే కౌంటర్ వేరువేరుగా లేకుండా ఒకే కౌంటర్ లో లావాదేవీలు జరపడం వల్ల యూనియన్ బ్యాంకు లోని ఖాతాదారులకు చాలా ఇబ్బంది కలుగుతుందని మహిళా సంఘాల విషయంలో వారికి కావలసిన కౌంటర్ ప్రత్యేకంగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.

# గణపురం రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 24:** గణపురం మండల కేంద్రంలో మంగళ వారం సాయంకాలం రాజీవ్ గాంధీ సెంటర్ లో వానాకాలం పంటల సాగు కోసం రైతుభరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ' పేరుతో సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా గణపురం మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ అధ్యక్షతన రైతు భరోసా సంబరాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు హాజరై ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభి శేఖం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని, ఇప్పటి వరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీపడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఎకరానికి 5 వేలు చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి 12 వేలు చొప్పున రైతులకు అందించడం జరిగింది. కేంద్రం కొనుగోలు చేయలేని పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తోందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్వర్టు పనులను త్వరగా పూర్తి చేయండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- 28వ డివిజన్ లో నిర్మిత కల్వర్టు పనుల పరిశీలన**



**వరంగల్ సిటీ, జూన్ 24(ప్రజాజ్యోతి):** కల్వర్టు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం నగర పరిధిలోని 28వ డివిజన్ సుశీల్ గార్డెన్ ప్రాంతంలో నిర్మిస్తున్న కల్వర్టును మేయర్ క్షేత్రస్థాయిలో సందర్శించి సమర్థవంతంగా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కల్వర్టు డ్రైన్ వర్క్ ల పనితీరును పరిశీలించిన మేయర్ గతంలో ఈ కల్వర్టు మూసివేసి ఉండేదని అట్టి కల్వర్టును విస్తరించి పరిమాణాన్ని పెంచి పునర్నిర్మించడం జరుగుతుందని వర్షాకాలం నేపథ్యంలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించిన మేయర్ ఈ ప్రాంతం లో నిర్మితమవుతున్న డ్రైనేజీ పనులపురోగతిని ఇంజనీరింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకొని వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏం హెచ్ ఓ డా.రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్ కంటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డి మరణం తీరని లోటు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 24, ప్రజా జ్యోతి:** ఈనాడు దినపత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ దత్తు రెడ్డి మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ లాల్ అన్నారు. వారి మరణం పట్ల వారు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు. దత్తు రెడ్డి హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దత్తు రెడ్డి ఆకస్మిక మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని, ఆయన కుటుంబ సభ్యులకు తెలంగాణ సామాజిక రచయితల సంఘం పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. దత్తు రెడ్డి హైదరాబాద్, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో పని చేసిన కాలంలో అనేక కథనాలు రాసి, మంచి పేరు తెచ్చుకున్నారని, ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న జర్నలిస్టు దత్తు రెడ్డి మరణం చాలా బాధకరమని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు

**ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం.**



**పరకాల, జూన్ 24, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి 6000 చొప్పున నిధులు జమ చేసి రైతుల కళ్ళల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆనందం నింపిందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సోద రామకృష్ణ, పరకాల పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్

**అర్హులైన ప్రతి ఒక్క రైతు బంధు పథకంలో దరఖాస్తు చేసుకోవాలి**

**రైతు భరోసా పథకం పై రైతులకు సూచనలు**



**ఎల్కతుర్తి జూన్ 24 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి రైతు భరోసా పథకం గురించి మాట్లాడుతూ. పథకంలో లబ్ధి పొందుతున్న రైతుల గురించి వివరించారు, అర్హులైన ప్రతి ఒక్క రైతు రైతుబంధు పథకంలో దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గురించి అన్ని విధాల ఆలోచిస్తూ రైతులకు మేలు చేస్తుందనే విషయాన్ని అందరూ గమనించాలని కొందరు రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేస్తు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలను అయోమయంలో పడవేసే విధంగా మాట్లాడుతున్నారని ప్రజలు ప్రతి ఒక్క విషయాన్ని తెలుసుకోవాలని వివరించారు, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతు బంధు పథకంలో ఏమైనా సందేహాలు సలహాలు ఉంటే మండల అగ్రికల్చర్ ఆఫీస్ నందు వివరాలు తెలుసుకోవాలని సూచించారు కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చుపెట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే,

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం,**


**శాయంపేట జూన్ 24 ప్రజా జ్యోతి:** రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చుపెట్టిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీనని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొనియాడారు. మంగళవారం మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు భరోసా సంబరాలలో ఎమ్మెల్యే పాల్గొని సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ






భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఏడాది న్నర కాలంలోనే రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చుపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించామన్నారు. గత ప్రభుత్వం ఎకరానికి 5000 చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6000 చొప్పున సంవత్సరానికి 12,000 చొప్పున రైతులకు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజి పడకుండా పెట్టుబడి సాయం అందించామన్నారు. అదేవిధంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం సీఎం వీడియో కాన్ఫరెన్స్ ను రైతులందరూ వీక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, ఏవో గంగా జమున,మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు అబ్బు ప్రకాష్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చక్రపాణి, కృష్ణమూర్తి,భాస్కర్, మార్కండేయ, కొమురయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన సీఎస్





**వరంగల్ జిల్లా కలెక్టరేట్ జూన్ 24 (ప్రజా జ్యోతి):** ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా గ్రామీణ అభివృద్ధి, కుడా, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇతర శాఖల సమన్వయంతో జిల్లాలో 31 లక్షలు ప్లాంటేషన్ లక్ష్యంగా నిర్దేశించి, దాని కనుగుణంగా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 57850 దరఖాస్తులను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించామని, 25166 దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు,1074 దరఖాస్తులకు నోటీసులు జారీ చేశామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అందుకు చుట్టు పక్కల జిల్లాల నుంచి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి కి డెంగ్యూ మలేరియా పేషెంట్స్ ఎక్కువగా వస్తుంటారని అట్టి పేషంట్ లోకేషన్ మ్యాపింగ్ చేయడం వలన ఆయా జిల్లా కలెక్టర్లకు సమాచారం ఇస్తూ సీజనల్ వ్యాధులను అరికట్టడం జరుగుతుందని, గతంలో ఈ విధంగా చేయడం వలన చాలా వరకు డెంగ్యూ మలేరియా వ్యాధులను అరికట్ట గలిగామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. టిబి ముక్తి భారత్ ద్వారా టిబి, హెచ్ఐవి, ఆల్కహాల్ స్మోకింగ్ తదితర వ్యాధి గ్రస్తుల సంఖ్య 1.56 లక్షలు కాగా, ఈ అంశం పై ప్రత్యేక శ్రద్ద వహించి నిర్మూలించుటకు కృషి చేస్తామన్నారు. మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ లో కేఎంసీ, రీజనల్ ఐ హాస్పిటల్, నర్సంపేట ఎంజిఎం ఆసుపత్రులు ఉన్నాయని, ఎక్కువ ఎంజిఎం మీద దృష్టి సారించి వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను నిర్మూలించుటకు చర్యలు తీసుకుంతున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధి దారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పని సరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డి ఆర్ వో విజయ లక్ష్మి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి హౌసింగ్ పీడీ గణపతి, డి ఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి, జెడి అగ్రికల్చర్ అనురాధ, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు, సత్యపాల్ రెడ్డి ఉమారాణి, జిల్లా వైద్యాధికారి సాంబ శివరావు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించాలి

**- 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్**

**వరంగల్ సిటీ, జూన్ 24(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులందరూ తొందరగా నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని 42వ డివిజన్ కార్పొరేటర్, డివిజన్ ఇందిరమ్మ కమిటీ చైర్ పర్సన్ గుండు చందన పూర్ణచందర్ కోరారు. మంగళవారం డివిజన్ పరిధిలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు అధికారులతో కలిసి కార్పొరేటర్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మంజూరైన లబ్ధిదారులందరూ ముగ్గు పోసుకునే ముందు సమాచారం అందించాలని ఎందుకంటే వారు ముగ్గు పోసిన రోజున సంబంధిత అధికారులు ఆ ఖాళీ స్థలాన్ని పరిశీలించి, ఫోటో క్యాప్చర్ చేసి, జియో టాగింగ్ చేస్తారని అన్నారు. అలా చేస్తేనే నిర్మాణ దశలను బట్టి బిల్లులు నేరుగా వారి అకౌంట్లలో పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కేడల పద్మ జనార్దన్, ఎలుగు సాంబేశం, దామరకొండ కరుణాకర్, మజ్జిగ తిరుమల్, హౌసింగ్ ఏఈ జగదీష్, డివిజన్ అధికారి ఆరోగ్యం, నాయకులు బొలుగుద్దు అనిల్, పాలకుర్తి సుమన్, సోమ అనిల్, కంచ మల్లయ్య, లబ్ధిదారులు కంచ గౌతమి, మద్ది రమ, కంచ కోమల, చిట్ల సృజన, కంచ కవిత, అవునూరి పూల తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలి

**ఝహౌజింగ్ పీడీ సిద్దార్థ నాయక్**

**హసన్ పర్తి, జూన్-24(ప్రజాజ్యోతి):**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ హౌజింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్దార్థ నాయక్ లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామాన్ని డిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమీషనర్ గోడిశాల రవీందర్ తో కలిసి పీడీ సిద్దార్థ నాయక్ సందర్శించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ రవీందర్, డిడబ్ల్యూఎంసి రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు,వార్డు అధికారులకు పంచాయతీ కార్యదర్శి హేమలత ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు,బెస్మెట్ లెవల్, రూఫ్ లెవల్,స్లాబ్ లెవల్ నిర్మాణాల గూర్చి వివరించారు. డిప్యూటీ కమీషనర్ రవీందర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం,బిల్లుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోహౌజింగ్ ఏఇ నరేందర్ రాజ్,ఇందిరమ్మ కమిటి సభ్యులు జోరుక పూల,తాళ్లపెల్లి రమా,రమేష్,గోపాల్,కొయ్యడ సునీల్, సౌరం సుధాకర్,పంచాయతీ కార్యదర్శి పరకాల హేమలత, కారోబార్ చాతల్ల సదానందం, సరిత,ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**హసన్ పర్తి, జూన్-24(ప్రజాజ్యోతి):**హసన్ పర్తి మండలం గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో భాష బోయిన యాదగిరి మరణించగా వారి పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి, ధైర్యం చెప్పిన హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెలపల్లి తిరుపతి, 65 డివిజన్ అధ్యక్షులు రామ్ రెడ్డి,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సునీల్, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాజన్ బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## వంగర పీవీ స్మృతి వనాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్





**భీమదేవరపల్లి జూన్ 24 ప్రజా జ్యోతి....**

వంగర పీవీ స్మృతి వనాన్ని సందర్శించి మొక్క నాటిన హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. మంగళవారం మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదాం ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. గోదాంలోని ఎరువుల బస్తాలు, యూరియా బస్తాలు, ఇతర ఎరువులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎరువులకు సంబంధించిన క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఈ సీజన్ లో ఎంత ఎరువులు అమ్ముడయ్యాయని, ఇంకా ఎంత మొత్తం స్టాక్ ఉందని, నిర్వహణ చేస్తున్న తీరు, గత సంవత్సరంలో ఎరువుల క్రయవిక్రయాలు, ఈ గోదాం నుండి ఎరువులను ఎక్కడెక్కడికి తీసుకెళ్లారని వివరాలను వ్యవసాయ అధికారులతో పాటు గోదాం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సీజన్ లో ఎరువుల విక్రయాలు సాఫీగా నిర్వహించాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. అనంతరం ముల్కనూర్ రైతు వేదికలో అధికారులతో కలిసి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వంగర పీవీ స్మృతి వనాన్ని సందర్శించి పనులను తొందరగా పూర్తి చేయాలని అధికారులతో అన్నారు. పీవీ స్మృతి వనంలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవో వీరేశం, తహసిల్దార్ రాజేష్, వ్యవసాయ అధికారి పద్మ,తదితరులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న హన్మకొండ జిల్లా కలెక్టర్**





**భీమదేవరపల్లి జూన్ 24 ప్రజా జ్యోతి:**

రాష్ట్ర ప్రభుత్వం హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కళాశాల , లా కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశాలకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం పంట సాగుకు ప్రవేశ పెట్టిన రైతు భరోసా పథకం కింద కేవలం 9 రోజుల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం రైతులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు.రైతు భరోసా సంబరాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినా మాట ప్రకారం రైతు రుణమాఫీ సంబురాలు, నగదు రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు , మండల రైతులు భీమదేవరపల్లి మండల లోని మూలుకనూర్ అంబేత్కర్ చౌరస్తా వద్ద ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలబిషేకం చేసి బాణసంచ ను కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ముల్కనూర్ రైతు వేదిక వద్ద ఉత్సవ కార్యక్రమంలో సిఎం తో వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ,హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ముల్కనూర్ సహకార సొసైటీ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు, అధికారులు, రైతులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొనడం జరిగింది . మరి ముఖ్యంగా రైతు రుణమాఫీ లబ్దిదారులు, అర్హులైన రైతులందరూ ఈ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, చిదురాల స్వరూప, కేతిరి లక్ష్మారెడ్డి,ఊస కోయిల ప్రకాష్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ కుమార్,మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, డాక్టర్ యెదులాపురం తిరుపతి,కొత్తకొండ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్దమల్ల వెంకటేష్, వీరభద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్య , చంద్రశేఖర్ గుప్తా,మాజీ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ కంకల సమ్మయ్య, సంపత్ ముదిరాజ్ , గజ్జల రమేష్, సురేష్, నారగోని నరేందర్ గౌడ్ , డబ్బా శంకర్ , కొంగ%శీ%డ సమ్మయ్య, పూదరి రవీందర్ ,సిద్దమల్ల రాజమౌళి, రాయిశెట్టి వణేష్ ,పొన్నాల మురళి, బొల్లంపల్లి షడ్రక్, గట్టు ప్రభాకర్, పూర్ణచందర్, పోల్సాని గోపాల్ రావు, కొమురయ్య, కుమారస్వామి, సతీష్, సుహాసిని ,బొక్కల స్రవంతి,అన్నపూర్ణ, మంజుల, విజయ రెడ్డి, శ్రీలత, శారద, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సుదీర్ఘ పోరాట ఫలితమే ఈఎస్‌సి వర్గీకరణ ఫలం

## జయగిరి గ్రామ నూతన కమిటీ ఎన్నిక



**హసన్ పర్తి, జూన్-24(ప్రజాజ్యోతి):** ఎంఆర్ పిఎస్ 30సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతోనే ఎస్సీల వర్గీకరణ సాదించామని ఎంఆర్ పిఎస్ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ,రాజారపు బిక్షపతి మాదిగ అన్నారు.మంగళవారం హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలను నిర్మించి జెండా ఆవిష్కరణ చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం 31వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్బంగా మనకు అండగా నిలిచిన ప్రతి కులానికి ధన్యవాదాలు తెలిపారు. ఎంఆర్ పిఎస్ నాయకులు తాళ్ళ సంపత్ మాదిగ మాట్లాడుతూ మన దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల పేదలకు మిగిలి ఉన్న సమస్యల మీద మన పోరాటం కొనసాగించాలని తెలిపారు.

**నూతన గ్రామ కమిటీ :** జయగిరి గ్రామ అధ్యక్షులుగా రేణుకుంట్ల దిలీప్ మాదిగ, ఉపాధ్యక్షులుగా రామంచ బిక్షపతి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా రేణుకుంట్ల సురేష్ మాదిగ, ఎంఎస్పి అధ్యక్షులుగా పోగుల బాబు మాదిగ,ప్రధాన కార్యదర్శిగా రేణుకుంట్ల సాంబయ్య మాదిగ, గౌరవ సలహాదారులుగా రేణుకుంట్ల అశోక్ మాదిగ ఎన్నికయ్యారు.

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- రైతుల ఆర్థిక అభివృద్ధియే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం-ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికే ఆదర్శం**

**- తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్**



**రాయపర్తి జూన్ 24 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా,రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో మంగళవారం అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం, వానకాలం పంట పెట్టుబడి సహాయం కింద అందించిన రైతు భరోసా శుభ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, సంబరాలు చేసుకున్న కార్యక్రమం తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు వల్లపు కుమార్,ఎంపీటీసీ కో-ఆర్డినేటర్ ఉల్లేంగుల యాదగిరి,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్ మరియు మండల పార్టీ ముఖ్య నాయకులు,రైతులు,రైతు సంఘాలు,స్థానిక ప్రజలు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రైతుల ఆశయాలు నెరవేరుతాయి అని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే రైతుల ఆశయాలు నెరవేరుతాయని,ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఏకకాలంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకంగా రెండు లక్షల రుణమాఫీ చేసినా ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో రైతుల ఆశయాలు ఒక్కొక్కటిగానెరవేరుతున్నాయని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తుందనీ అన్నారు,ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది అని సన్న బియ్యం, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి ,ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు దేశానికి ఆదర్శమని, రానున్న రోజులలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తు0దని అన్నారు.

# అరకొరగా పంట రుణాలు



మరికొంతమంది రైతులు వడ్డీలు చెల్లించి రుణాలను రెన్యూవల్ చేసుకున్నారు కొందరు రైతులైతే విషయం తెలియక రుణాలు చెల్లించ లేదు. ఈ కారణంగా బ్యాంకు అధికారులు పాత బకాయిలు చెల్లిస్తేనే కొత్తగా పంట రుణాలు ఇస్తామని కొర్రీలు విధించారు. ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గత ఏడాది 2 లక్షల రూపాయల వరకు పంటల రుణమాఫీ ఏకకాలంలో చేసింది. జిల్లాలో 70 శాతానికి పైగా రైతులకు రుణ మాఫీ జరగగా, కొత్తగా తిరిగి పంట రుణాలు తీసుకున్నారు. అయినా కూడా వంద శాతం మంది రైతులకు పంట రుణాలు దక్కలేదు. కనీసం ఈ ఏడాదైనా బ్యాంకు అధికారులు స్పందించి లక్ష్యం మేరకు పంట రుణాలను అందరి రైతులకు ఇవ్వాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

# రాయపర్తి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రాయపర్తి జూన్ 24 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. **అధ్యక్షుడు**:ఎనగందులసదానందం**ఉపాధ్యక్షుడు** :ఎనగందుల విష్ణు **కోశాధికారి** :ఎనగందుల శ్రీను **సలహాదారులు** :లింగయ్య, వర్ధయ్య యాదగిరి, మహేందర్, యాకయ్య **సభ్యులు** :ఎనగందుల ప్రవీణ్,రత్నాకర్, కుమార్, మల్లయ్య, మహేందర్, సతీష్, వెంకటయ్య, సందీప్, మహేష్, హరీష్, సంపత్ నన్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషిచేస్థాము అన్నారు.

# సిపిఐ నేతల పైసల వసూల్..!

**బాధితుల ఆవేదన..!**

**300 మంది వద్ద డబ్బులు వసూలు చేశారని ఆరోపణ**

**చర్యలు చేపట్టాలని బాధితుల డిమాండ్..!**

**కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తుంది: సిపిఐ నేత ఓదెలు**

**డబ్బుల వసూల్ పట్టి బూటకము..!**




**కమలాపూర్ జూన్ 24 ప్రజా జ్యోతి న్యూస్** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరుకు సిపిఐ నేతలు తమ వద్ద నుండి సుమారు పదివేల రూపాయలను వసూలు చేశారని బాధితురాలు హరిత మంగళవారం మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. హరిత మాట్లాడుతూ.. కమలాపూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని సుమారు మూడు వందల మంది వద్ద పదివేల రూపాయల చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. పేద ప్రజలైన అబద్ధ సిపిఐ నేతలు అపద్దపు మాటలు వాగ్దానాలు చెప్పి వసూల్ చేయడం పట్ల ఆవేదన చెందారు వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చర్యలు చేపట్టి వారిపై చర్యలు చేపట్టి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల మంజూరు పత్రాలు అందించాలని ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.

**సిపిఐ నిజాయితీగా పోరాటం చేస్తుంది. కాంగ్రెస్ నాయకుల కుట్ర..!**

సిపిఐ పార్టీ నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి న్యాయం ధర్మం కోసం పోరాటం చేస్తుందని, అక్రమ వసూలు చేయడం అవసరం లేదని సిపిఐ మండల కార్యదర్శి నకీర్త ఓదెలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కొంతమంది కావాలనే అమాయకపు ప్రజలతో తప్పుడు ఆరోపణలు చేపిస్తున్నారని ఇలాంటి నీచమైన ఆరోపణలు చేసి సిపిఐ పార్టీ ప్రతిష్టను దిగజార్చలేరని గుర్తు చేశారు.

